
పాపాలు చేసినా సరే దేవుడుకి ఉత్సవాలు చేయిస్తే, తీర్థ యాత్రలు సేవిస్తే ఒక అగ్గిపుల్లకు ఎండుటాకులు భగ్గున అంటుకొని మండినట్లు పాపాలన్నీ భస్మపటలం అవుతాయి అని శాస్త్రాలు ఎలుగెత్తి చాటుతున్నాయి కనుకనే అన్యాయాలు చేయడానికి పుట్టినవస్తారు. మరి ఈ ఉత్సవాలకు దేవుడు సంతోషిస్తాడో, సంతోషించడో, పాపాలు ఉంటాయో పోతాయో తెలియదుకాని ఈ మనుషులకు చేసే సన్మానాలు మాత్రం మంచి ఫలితాలనే ఇస్తాయి. అందుకే ఆనాటి సాయంకాలం ఆదర్శదంపతులు "రాధికా రామం" అనే ప్రకటనతో వారికి సన్మానసభ ఏర్పాటు చేశారు.

వారిది ఆదర్శ వివాహమనీ, ప్రస్తుత పరిస్థితులకు పరమ ప్రయోజనకారి యనీ ఇటువంటి వివాహాలవల్లనే మన ఆశయం నెరవేరుతుందనీ, వర్ణవ్యవస్థ సమసిపోయి సామైక్యస్థితి విలసిస్తుందని రాధిక స్త్రీజాతి ప్రగతికి పునాదిరాయి వేసిందని, ఆమె చూపిన ఈ తెగువ మగ వాళ్ళందరికీ ఆదర్శంకావలెనని ... ఇలా తమకు తోచిన అభ్యుదయ పదజాలమంతా ఉపయోగించి చాలా మంది ప్రసంగించారా సన్మాన సభలో.

సత్యంకు అక్కడ కూర్చుండ బుద్ధికాలేదు. అతనికి కోపం చిరాకు, అసహ్యం ఒకేసారి కలిగాయి. వారి పొగడ్తలకు రాధికా రామం తగదు అనికాదు ఆ పొగడ్తలు చేసిన వారి వ్యక్తిత్వము తగినిదని. ఆ రోజు విమర్శించిన ఆవే నోళ్ళు ఈ రోజు హర్షిస్తున్నాయని.

ఎల్లప్పుడూ.....

టి. ఎన్. హెచ్. వారి

♦ సైనిక్స ♦ ఆర్. ఓ.

కలర్ బనిన్లనే

ఉపయోగించండి.

ఆంధ్రా మరియు ఒరిస్సా ఏజెంట్లు:—

దుర్గా ఏజెన్సీస్, పి. బి. నెం. 84, విశాఖపట్నం-4.


# ఎవరు త్యాగి?

* రచన: "ప్రవీణ్ సుశ్రీ" *

జీతంచాలడం లేదు. జీవితం చావనివ్వడంలేదు. జీవితం మీద ఆశ నేటి ధరల్లా రోజు రోజుకీ పెరిగిపోతూంది. కుచేల సంతానంలా ఏడుగురు. "రమేష్" పెద్దవాడు బి.ఎ. వరకు చదివాడు. ఉద్యోగాన్వేషణే వృత్తిగా పెట్టుకుని తిరుగుతున్నాడు. తర్వాత పెండ్లీడు కెదిగిన ఇద్దరాడ పిల్లలు?... పెద్దవాడికైనా వుద్యోగం దొరికితే బావుణ్ణు! "ఎలా? ఎక్కడ?" ఏంచేయాలి? ఇదీ నిత్యం కుటుంబరావు మస్తిష్కంలో తుఫానులా తిరిగే ఆలోచన్లు.

కుటుంబరావు రైల్వేలో పాయింట్సమెన్‌గా పనిచేస్తున్నాడు తను, భార్యా, ఏడుగురు, పిల్లలు వెరసి తొమ్మిది మంది. సంతానం పెద్దది. సంపాదన చిన్నది. అటుదిఇటు, ఇటుది అటు మారితే బావుండునేమో అని అనిపిస్తుంటుంది ఒక్కోసారి అతనికి. కుటుంబరావు పేరు సార్థకం చేసుకున్నాడు. ఏడుగురికి తండ్రియై, పత్రికల్లో అధిక సంతానంపై "కుటుంబరావు కార్టూన్లు" చాలా చూశాడు. అవన్నీ తన్ను చూసే వీళ్ళంతా గీసేస్తున్నారేమోనని తన అనుమానం ఒక్కోసారి కార్టూనిస్టులను తిట్టుకునేవాడు, కుటుంబ నియంత్రణ పాటించినా బావుండేది అని అనిపించేది.

రమేషు తర్వాత ఇద్దరాడపిల్లలు H.S.C. వరకూ చదివి, ఎవరిగోళ్ళు వాళ్ళు మాత్రమే గిల్లుకున్న వేగిల్లుకుంటూ కొంతకాలం గడి


పారు కానీ, అవీ అయిపోయింతర్వాత ఏమీ చేయడానికీ పాలుపోదని తెల్సుకుని, ఈ మధ్యనే ఆపనీ మానుకుని, ఇంట్లో తల్లికి సాయం చేయడం మాత్రమే చేస్తున్నారు.

ఈ సంసార భారాన్ని అతనొక్కడే మోయడం వలన, కుటుంబరావు కాస్త వంగినట్లుగా అగుపిస్తాడు. రైల్వేనుండి ఎన్ని మార్గాల ద్వారా డబ్బు గుంజవచ్చునో, అన్ని మార్గాల నుండి, లోనుల ద్వారా డబ్బును గుంజేశాడు అన్నీ తీయడం వలన, సెన్సార్ కటింగ్ అయ్యి ప్రతీనెలా ముష్టి మూడొందలుగూడా సరిగ్గా రావడంలేదు. కనుక బయట వడ్డీలకు డబ్బులు తేవాల్సివచ్చేది. చివరికి అసలు తీరడం కాదు గదా, పెరిగిన వడ్డీలే తీర్చలేక నడుంవిరిగిపోయింది కుటుంబరావుకి.


ఈ కారణాలవల్ల కుటుంబరావుకు ఇంట్లో శాంతి, డ్యూటీలో విశ్రాంతి కరువైనదనే చెప్పాలి. ఒక్కోరోజు అకారణంగా కసురుకుంటాడు...బోనులో పులిలా అటూ ఇటూ వూరికినే ఇంట్లో పచార్లు చేస్తాడు. అప్పుడు ఎవరూ అతని జోలికిపోరు.

ఒకరోజు ఇలాగే జరిగింది. ఒకరోజు అందరూ కూర్చుని అన్నం తింటున్నారు. కుటుంబరావు అన్నంతింటున్న వాడల్లా రమేష్‌ను చూసి అడ్డగాడిదలాగున్నావు! ఎక్కడైనా ఉద్యోగం ప్రైవేయరాదురా. సిగ్గులేదూ! నీవు తింటున్నది అన్నం కాదురా! నా చమట! నా రక్తం! అని తిట్టిపోశాడు ... అందరూ ఒక్కసారిగా తినడం మానివేశారు. రమేష్ ఈ హఠాత్ పరిణామానికి తట్టుకోలేక పోయాడు. అన్నం కలుపుతూన్న వాడల్లా ఆగిపోయాడు. దుఃఖం బాధ మిళితమై కన్నీటి రూపంలో బయటపడి,


"SELEKT"
Motors and Pumps
IS, 325



For :--EFFICIANCY, ECONOMY AND TROUBLE FREE SERVICE



Manufactured by:
CHITRA INDUSTRIES
COIMBATORE-641 005.
Grams: "SELECT PUMP" Phone: 24548
-: సేల్స్ బ్రాంచ్ :-
చిత్రా ఇండస్ట్రీస్
5-1-446, రాణిగంజ్
సికిందరాబాద్-3 (ఎ పి) ఫోన్ : 77826
డిస్ట్రిబ్యూటర్స్ :
లక్ష్మీ ఏజెన్సీస్
రాణిగంజ్ : : సికిందరాబాద్-3.

అందుకు నిదర్శనంగా రెండు కన్నీటి చుక్కలు రాలి అన్నంలో కలిసిపోయాయి. "అవును నాన్న అనడంలో తప్పులేదు. ఈ వయస్సులో వారినినేను ఆదుకోనడం పోయి ఇంకానేను వారికి నేను భారంగా వుంటున్నాను...తప్పక వుద్యోగం సంపాదించాలి, అపుడే ఈ గడప మళ్ళీత్రొక్కాలి ...లేకుంటే!...లేకుంటే!..." అని ఇలా తనలోతాను అనుకుంటూ! చివరికి ఏదో నిర్ణయించుకున్నవాడై, కలుపుతూన్న అన్నంలో నీళ్ళు కుమ్మరించి, తల్లి పిలుస్తున్నా వినిపించుకోకండా ఎక్కడికో వెళ్ళిపోయాడు.

"అన్నంతిన్న తర్వాతనన్నా అనగూడదా అనేదేమిటో! పాపంవాడు ఆర్థాకలితో వెళ్ళి పోయాడు." అంది బాధగా అతని భార్య.

"ఎక్కడికీవెళ్ళడు ఆకలేస్తే మళ్ళీవాడే తిరిగి వస్తాడు" అని అన్నాడు. అలా అన్నాడే గానీ, రాడేమోననే శంక ఒక ప్రక్క వేధి స్తోంది.

రాత్రి 9 గం॥లు అయ్యింది రమేష్ ఇంకా రాలేదు. ఇంటిల్లపాదీ విచారంలో మునిగి పోయారు. పైకి గాంభీర్యం ప్రకటిస్తున్నా కుటుంబరావు గూడా విచారంగానే వున్నాడు. కుటుంబరావు ఆ రాత్రి 12 గం॥లకు డ్యూటీకి వెళ్ళాలి. కానీ ముసురుగొన్న ఆయన ఆలోచన్లు నిద్దర పోనీయడం లేదు. "నేను త్వరలో రిటైర్ అవుతాను. ప్రావిడెంట్ ఫండ్ ఇస్తారు. ఆడ పిల్లలకు ఏలాగోలాగు పెళ్ళిళ్ళుచేయవచ్చు. గానీ రమేష్‌కి ఉద్యోగం ఇస్తారని నమ్మక మేమిటి? నా తర్వాత ఇల్లుచక్కదిద్దాల్సిన వాడు వాడేగదా!...రమేష్‌కి వుద్యోగం ఇవ్వ రనే భయం పట్టుకొంది. ఇలా భయపడడానికి కారణం, కుటుంబరావు ముక్కుసూటిగా పోయే మనిషి అవ్వడమే.

పాయింట్స్‌మెన్ అసోషియేషన్‌లో యాక్టివ్ మెంబరు. సమ్మెలు, పైగా నిరాహార దీక్షలు చేసి, పనికి అంతరాయం కల్గించేవాడు. అందరి ఆఫీసర్ల క్రోధానికీ గురి అయ్యాడు, వారు చేస్తున్న అన్యాయక్రమాలను బయట పెట్టే వాడు, అంతేకాదు. ఆఫీసర్లమీద కోర్టులో కేసులుపెట్టించి ఆఫీసర్లను నానాయాతనలు పెట్టేవాడు. అందువలన ఎపుడో రావల్సిన ప్రమోషన్ ఆగిపోయింది. ఇక జీవితంలో


USE ALWAYS......

GENEVA BANIANS

Our Special Qualities :

★ HELAN Bolder ★ RACKET Interlock
★ PILOT Folder-Fine ★ VINSTAR Interlock
★ CALICO ★ PILOT Plain
★ SHOLAY Fine ★ TIPTOP
★ 51 PLAIN



--: Manufacturers :--

Geneva Knitters

3-C, Stanes Road 4th Street : : TIRUPUR - 638 602.

తనకు ప్రమోషన్ రాదని నిర్ణయించుకున్నాడు. ఇక తన రమేష్‌కి ఆఫీసర్లు వుద్యోగం ఇస్తారనే నమ్మకమేమిటి?... కానీ రమేష్‌ని రైల్వేలో ఎలాగైనా ఇరికించాలి! ... ఆలోచించాడు. బాధపడ్డాడు, బాధపడ్తూ ఆలోచించాడు. అంతే కాసేపటికి బుర్రలో మంచి ఆలోచన వచ్చింది.

సమయం రాత్రి 11-30 గం॥లు అయ్యింది. రమేష్ ఇంకారాలేదు. పిల్లలంతా నిద్రలో మునిగివున్నారు. భార్య భర్తలు ఇద్దరూ అన్నం తినలేదు. కుటుంబరావుకి డ్యూటీకి టైం అయ్యింది. కుటుంబరావు హ్యాండ్ లాంప్ తీసుకున్నాడు...భార్యదగ్గరకు వచ్చి, ఆమె నిద్రపోలేదని తెల్సుకుని..."ఏమేవ్ ఎందుకే ఏడుస్తావ్?" వాడు వస్తాడులేవే అన్నాడు.

"ఇంకవాడురాడండీ! నాకు తెలుసు! వాడిక రాడు" అంది విచారంగా లేచి కూర్చుంటూ.

"చూడు! వాడు వస్తాడు వాడికి రైల్వేలో వుద్యోగం దొరుకుతుంది!" నీవు ధైర్యంగా వుండు.

"ఏమిటీ మీరంటుంది? రైల్వే వుద్యోగమా?" వాడికా! ఎలా! ఎవరిస్తారండీ?

ఎలా వస్తుందో! నీవేచూస్తావు! పిల్లలు జాగ్రత్త! ఇక నాకు టైం అయ్యింది" అని భార్యను, నిద్రపోతూన్న పిల్లలనూ ఒకసారి తృప్తిగా చూచి, చీకటిలో కరిగిపోయాడు.

భర్త చీకటిలో కనిపించినంతవరకూ చూసి ఆపై తలుపు వేసుకుంది ఆమె.

* * *

షంటింగ్ జరుగుతూంది. ఇంజను వెనక్కు వస్తూంది కుటుంబరావు కప్లింగ్స్ వేయాలి. అదీ ఇతని డ్యూటీ. ఇంకా ఇద్దరు ముగ్గురు

'ఎస్' బీడీల ఎగుమతి



కెనడా, స్విట్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు, ఎ. హబీబిర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి ఔతున్నాయి. అంతేకాదు, అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్ బెల్జియం, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాల లోకూడా వీటిని ప్రవేశ పెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలుకూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

సిగ్నల్సు చూపిస్తున్నారు. కుటుంబరావు పట్టాల మధ్యకు వెళ్ళి పనిలో నిమగ్నుడై వున్నాడు. అంతే! 'ధన్ ' మని ఇంజను వ్యాగన్లను గుద్దుకునే సమయం కనిపెట్టి, తను చేయవల్సిన పని ఆవలకు నెట్టి, అమాంతంగా కావాలని, బఫర్స్ మధ్యకు వెళ్ళాడు. అంతే! అమ్మా! అంటూ! రక్తం కక్కుకుంటూ కుప్పగా కూలిపోడవం జరిగింది. పాపం! కుటుంబరావు పంచప్రాణాలు అనంత వాయువుల్లో లీనమయ్యాయి.

* * *

కుటుంబరావు చనిపోయినందుకు నష్టపరిహారంగా రైల్వే వారు వెయ్యిరూపాయలు కుటుంబానికి అందజేశారు.

రమేష్‌కు ఉద్యోగం ఇస్తామని కూడా ప్రామిస్ చేశారు.

కానీ రమేష్‌జాడ తెలియరాలేదు.

కానీ కొంతకాలానికి ఒక డైలీపేపర్లో 'ఒక నిరుద్యోగి ఆత్మ హత్య'' అనే హెడ్డింగుతో రమేష్ ఫొటోతో సహాపూర్తి వివరాలతో పడింది.

అదే రోజు! కుటుంబరావు పేర, ఒక వుత్తరం రమేష్ పేరటక వుత్తరం, రెండువుత్తరాలు పోష్టు మెన్ ఇచ్చి వెళ్ళాడు, ముందు రమేష్ పేరవున్న కవరుచించి చదివారు. అది అప్పాయింట్ మెంట్ ఆర్డరు. రమేష్‌ని రైల్వేలో క్లర్కుగా అపాయింట్ చేసినట్లు వుద్యోగంలో వచ్చి చేరమన్నట్లు వుంది. ఇంటిల్లపాదీ ఆనందించారు. గానీ ఆ ఆనంద మరెంతో సేపు కూడా లేదు. ఎలావుంటుంది? అసలు వ్యక్తి లేనే లేడయ్యె!

ఇంకా కుంటురావు పేర వచ్చిన వుత్తరం చూశారు.

ఆశ్చర్యం అది రమేష్ దగ్గర నుండి వచ్చింది. అందులో ఈవిధంగా వుంది.

''పూజ్యులైన తలిదండ్రులకు నమస్కారం!

నాన్నా! నీవింత నన్ను పెంచి పెద్దవాడిని చేసినా! నీ ఋణం తీర్చుకోడానికి, ఈ విశాల ప్రపంచంలో నాకు వుద్యోగం ఎక్కడా దొరకలేదు. ఈ గడ్డు రోజుల్లో కుటుంబ సభ్యుల్లో ఎవరైనా ఒకరు తగ్గితే నీకు భారం కాస్త తగ్గినట్లుగావుంటుందని భావించి నేను చివరికీ నిర్ణయానికి వచ్చాను. నాకు జీవితం మీద విరక్తి కల్గింది. అమ్మా, చెల్లెళ్ళు, తమ్ముళ్ళు జాగ్రత్త! ఈ వుత్తరం మీకు అందేలోగా నేను ఈలోకం విడిచివెళ్ళిపోతాను."

ఈ పని చేసి మీకు కష్టాన్ని కల్గిస్తున్నందుకు నన్ను మన్నించండి! నాన్నా నేను పిరికివాడిని, ఈ జీవితంతో పోరాడలేని వాణ్ణి. నన్ను క్షమించండి!

ఇట్లు,

''మీ రమేష్'' అనివుంది.

అంతే! రమేష్ తల్లి బాబూ! రమేష్ అంటూ మొదలు నరికినమానులా నేల కొరిగింది.

పిల్లలందరూ! అమ్మా! అంటూ ఆమె పై పడిపోయారు. పాపం! కుటుంబరావు ఆత్మ వారిపై జాలిగా రెండు కన్నీటి చుక్కలను రాల్చింది! పాపం! చ్చ!

(అంకితం: ''మన భారత దేశంలో ఎక్కువ మంది పిల్లలను కని పోషించలేక, అప్పులపాలై, కడకు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబరావుల ఆత్మలకు, ఇంకా బ్రతకలేక చావలేక! బ్రతికున్న కుటుంబరావులాంటి శవాలకు'')